ఈ వారం కథ

చింతచెట్టు

డాక్టర్ రసాని

అది మధ్యాహ్నం మూడుగంటల సమయం.

వేసవికాలం కాకపోయినా ఎండ తీవ్రత యింకా పూర్తిగా తగ్గలేదు.

ఆ సమయంలో మట్టిరోడ్డుమీద ఎర్రటి దుమ్ము రేపుకుంటూ పోతోంది జీపు.

జీపు వెనకసీట్లో కూర్చొనివున్న రామనాథంకు అల్లంతదూరంలో కనిపిస్తున్న చెట్టుమచూసి తెగ ఆనందం కలిగింది.

జీపు ముందుకు దూసుకుపోయేకొద్దీ ఆ చెట్టు యింకా స్పష్టంగా కనిపిస్తోంది.

దాన్ని చూస్తున్న రామనాథం బుర్రలో గతంతాలూకు ఆలోచనలు కందిరీగల్లా రేగుతున్నాయి.

"అదే చెట్టు!"

"చింతచెట్టు!!"

"ఆ చెట్టుకింద మొదట్లోనే అయ్యవారు కూచుండేది. రెండువరుసల కట్రాళ్ళు....మూరెడెత్తు అరుగులవేసి, దానిమీద మట్టిపోసి చదరంచేసి పెట్టిన ఆ రాతి తిన్నెమీదనే అయ్యవారు కూర్చొని చదువు చెప్పేది. ఆ చెట్టుకింద చదువుకుని ఎందరు పిల్లకాయలు ఆఫీసర్లయినారో...అదిగో! ఆ చెట్టుకిందనే నేనూ ఓనమాలు నేర్చుకున్నది.

అప్పుడామిపిల్చె అయ్యవారు దగ్గర బెత్తం దెబ్బలుతిన్నది అక్కడే. నా బంగారు బడివనుకు మహారాజులు వడ్డీ

చెట్లో వాలడం అతని కింకా గుర్తే... ఆ మట్టిచెట్టు చిగురించి నపుడు...విశాలంగా కనిపించే లేత ఆకుల్ని రైతులు కోసుకొనివెళ్ళి వాటిని ఎండబెట్టి, ఎండిన తర్వాత నీటిలో నానబెట్టి, వాటిలో విస్తరాకులు కుట్టుకోవడం కూడా అతనికి గుర్తే... ఆ పల్లె చుట్టూ చెరుకుతోటలు, మామిడితోటలు, ఉత్తరానున్న చెరువు, ఆ చెరువునుంచీ వచ్చే కాలువలు, మడకలు భుజానవేసుకుని మళ్ళగెనిమలంట తిరిగే రైతులు అంతా అతనికెరుకే... అక్కడ ఆమాయకులయిన ఆపల్లెపిల్లలతో ఈతని శైశవ క్రీడలూ ఆనందంగానే గడిచాయి. అదంతా తలుచుకుంటుంటే రామనాథానికి వళ్ళు పులకిస్తోంది. జీవితంలో ఎప్పుడో ఒక్కప్పుడు ఆ ప్రదేశాన్ని చూడాలని అతనిలో వున్న తీరని కోరిక..

ఇన్ని రోజులకి ఆ కోరిక తీరబోతోంది!

లోలోపలే ఆనందపడిపోసాగాడు రామనాథం.

"ఇప్పుడు ఆ పల్లెలో స్కూలుకు పెద్ద బిల్డింగువుంది. అలాగే పల్లెలోని పూరిండ్లన్నీ పక్కాబిల్డింగులైపోయివుండచ్చు. అప్పుడు ఒక వేరుశనగకాయలమూట సంభై కేజీలు ముప్పయి రూపాయలమ్మేది. ఇప్పుడేమో మూడువందలు. అప్పుడు మూరుకేజీం

వల్ల ఆ ప్రాంతంలో పచ్చదనం మచ్చుకయినాలేదు. పశువులు, గొర్రెలు ఆవాడులాగా గుంపుగాలేవు. ఒకటో అరో కనిపిస్తున్నాయి. అవయినా ఆరోగ్యంగాలేవు. మేత లేక బక్కచిక్కి చర్మం కప్పుకున్నట్లు కనిపిస్తున్నాయి. ఇదంతా చూస్తుంటే రామనాథంకు ఆశ్చర్యమే కాదు ఆవేదన కూడా కలిగింది.

ఆ చెట్టు కింద ప్రస్తుతం ఎవ్వరూ కనిపించలేదు.. దానికి కొంత దూరంలో పాడుబడిన పత్రంలాంటి శిథిలావస్థలో మన్న ఒక యిల్లు కనిపించింది.

ఆ చెట్టు కింద ఆ అరుగు ఆలాగేవుంది.

ఎవ్వరో ఇద్దరు పిల్లలు ఆ అరుగు కింది భాగాన గోళీలు విసరివేస్తూ ఆడుకుంటున్నారు.

"ఇదే స్కూలేమో?" అని ఒక్కక్షణం మనసులోనే అనుకుని రికార్డులో బిల్డింగు వున్నట్లుంది కదా ... అయినా నా భ్రమ కానీ ఇంకా ఈ చెట్టుకిందనే ... బడి ఎలా వుంటుంది ? అనుకున్నాడు .

ఆ చెట్టు కింద నిలబడి ఎదురుగా కనిపిస్తున్న వీధిలోకి చూశాడు. ఉత్తరదక్షిణంగా వున్న ఆ వీధిలో కొందరు స్త్రీలు చీంకుచ్చెళ్ళు ఎగచెక్కి నడుముల కింద నీళ్ళ బిందెల్ని పెట్టుకొని మోసుకువెళుతున్నారు. కొందరు పిల్లలు ఆడుకుంటున్నారు. ఇద్దరు ముసలివాళ్ళు ఒక బండరాతిమీద కూర్చొని వక్కాకు నములుకుంటున్నారు. వారు తంబాకర్ర ఉమ్మిన ఆ ప్రదేశం ఎర్రగా .... రక్తపు మరకలతో నిండిఉన్నట్లు కనిపిస్తుంటే ఈగలు జుమ్ముని ఆ ఎంగిలిపైన వాలుతున్నాయి వీధిలో పెద్దగా జనసంచారం లేదు.

డ్రైవరూ ఆ ప్రదేశాన్ని వింతగా చూస్తున్నాడు... సుమారు పదిహేను సంవత్సరాల నుంచీ ఆ డ్రైవర్ అక్కడ పనిచేస్తున్నా ఏనాడూ ఆ ఊళ్లోకి అడుగుపెట్టి ఎరుగడు. ఆ మాటకొస్తే ఒక్క రాజకీయ నాయకులు తప్ప ఏ ఆఫీసరు ఆ ఊరిని సందర్శించిన పాపాన పోలేదు. అందుకే ఆ డ్రైవర్‌కి ఆ ప్రదేశం కొత్తగా, విచిత్రంగా అనిపిస్తోంది.

అక్కడ గోళీలు ఆడుకుంటున్న విద్యా

అవి పుల్లప్ప చెప్పగానే "పుల్లప్ప అదేం పేరయ్యాబాబు" అనుకుని "ఇప్పుడు అయ్యవారెక్కడుంటాడు?" అని తిరిగి ప్రశ్నించాడతను.

"పెపిరింటోళ్ళ యింటాకాడుంటాడుసా !"

"ప్రసిడెంటింటికాడనా ... అక్కడెందుకుంటాడు?" అనుమానంగా అడిగాడు రామనాథం.

"అడ మా అయ్యవారు , ఇంకా కొందరు, ఎబ్బుడూ సీట్లాడతావుంటారు సా"

కాస్త చమువేర్పడడంతో నిజాన్ని నిర్భయంగా చెప్పాడు పుల్లప్ప.

"మరి రికార్డులు,రిజిష్టర్లు ఎక్కడుంటాయి." కూపీలాగాడు.

"అయ్యకూడా పెపిరింటోళ్ళింట్లోనే వుంటాయిసా ..."

"సరే పుల్లప్పా ! నువ్వెళ్లి అయ్యవార్ని పిల్చుకొని, రికార్డులు తీసకరమ్మను ... ఇద్దో ... మా డ్రైవర్ కూడా వస్తాడు ... తీసకపో" అని పురమాయించాడు రామనాథం.

రాజు జారీ చేసిన ఆజ్ఞను అమలు చేయడానికి వెళుతున్న పైకికుల్లా ... ఉత్సాహంగా బయలుదేరారు వాళ్ళు.

క్షణాల మీద అక్కడికి రిజిష్టరు, రికార్డులు పట్టుకొని... పరుగెత్తుకుంటూ వచ్చాడు ఆస్కూల్ టీచర్.

ఎప్పుడూ లేందే ఇప్పుడు 'తనిఖీ' అధికారులు వచ్చారని వినినప్పటి నుంచీ ... సగం జావకారిపోయివున్నాడా టీచర్.

ఒకప్పుడు ఆ చెట్టుకిందనే ఓనమాలు దిద్దుకొని,చదువుకున్న రామనాథం, ప్రస్తుతం 'ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్' హోదాలో తనిఖీకి వచ్చాడు.

కొత్తగా ఇన్స్పెక్టర్‌గా వచ్చిన రామనాథం వస్తున్నట్లు అక్కడ ఎవ్వరికీ తెలియదు. స్వతహాగా రామనాథం చాలా స్ట్రిక్ట్ ఆఫీసరు. ముక్కుకు సూటిగా పోయే రకం. అవినీతికి, అక్రమాలకులొంగని మనం. 'ఇలాంటి స్ట్రిక్టు ఆఫీసర్లుండబట్టే ఇంకా భూమిపైన

మనసులో తిట్టుకుంటూ మౌనంగా నిలబడ్డాడు సుబ్రహ్మణ్యం.

"టీచర్ అంటే ... ఒకగొప్ప బాధ్యత కలిగినవాడు ... ఒక విజ్ఞాన జ్యోతి ... ఆ జ్యోతితో ఎన్నో వెంగలి దీపాలని వెలిగించి విద్యాదానం చేయాల్సిన పవిత్రమైన కార్యం నిర్వర్తించేవాడు... అలాంటిది ... నువ్వు చేస్తున్నదేమిటి ... యూ ఆర్ పీటింగ్ ది చిల్డ్రన్స్ ..." అని చివాట్లు పెడుతూనే విద్యార్థులవైపు తిరిగి "అయిదో తరగతి వాళ్ళెందరు... మొత్తం స్ట్రెంత్ ఎంత స్కూల్లో?" ... అని ప్రశ్నించాడు.

"అయిదో తరగతిలో పదిమంది, నాలుగులో పన్నాలుగు, మూడులో పద్దెనిమిది, ఒకటి రెండులో కలిపి ఇరవైఆయిరు.

మొత్తం కలిపి అరవైఏడుమంది ...."

లెక్క చెప్పాడు సుబ్రహ్మణ్యం.

"అన్నట్టు స్కూలుకు చెయిరు, టేబులు యింకా ఫర్నీచర్ లేదా?" చుట్టూ పరికిస్తూ అడిగాడు రామనాథం.

"టేబుల్ లేద్సార్... ఎన్నిసార్లు ... ఆర్జీ పెట్టుకున్నా లాభంలేకపోయింది. పోతే వున్న ఒక్క చెయిరూ ... ప్రెసిడెంటు గారింట్లో వుంది ..."

"అక్కడెందుకుంది." సీరియస్‌గా అడిగాడు.

"సంవత్సరం క్రితం ప్రెసిడెంటు గార



మ్మాయి పెద్ద మనిషయితే, కూర్చోబెట్టడానికి తీసుకువెళ్ళారు ... తిరిగి ఇవ్వనేలేదు ... అందుకే ఈ తిన్నే చైర్‌గా ..." చల్లగా చెప్పాడు.

గాడు రామనాథం.

ఇక నిజం చెప్పక తప్పలేదు సుబ్రహ్మణ్యానికి.

"నేను వచ్చినప్పట్నించీ... ఈ స్కూల్లో ప్రెసిడెంటుగారి గొడ్లే..... ఆయన పెద్ద భూస్వామి... ఇదేమిటని అడగలేక .. ఈ చెట్టుకిందనే ..."

అని ఇంకా ఏదో చెప్పబోయాడు

ఆపైన వినలేక పోయాడు రామనాథం.

"ఛీ... ఎందుకయ్యా నీలాంటి వాళ్ళు ఉద్యోగం చేసేది... ఇష్టం లేకపోతే విరమించుకోరాదు ... ఇలా విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం ఎందుకయ్యా ... చదువుకున్నావే ... ధనవంతుడని ప్రెసిడెంటు తొత్తులుగా బతుకుతూ అతనితో పేకాడుతూ కాలం గడపడానికా నీకు ప్రభుత్వం జీతమిచ్చేది ఛీ" అని చివాట్లు పెట్టి, కంప్లెయింటు బుక్కులో అన్నీరాసి, అతని సంతకం తీసుకున్నాడు రామనాథం.

"సార్!సార్! తప్పయి పోయింది క్షమించండిసార్!" అంటూ సుబ్రహ్మణ్యం అతని కాళ్లావేళ్ల పడ్డాడు. కానీ అతను లెక్కచేయలేదు.

డ్రైవర్‌తో బాటు అక్కడినుంచీ వచ్చేశాడు.

ఉచిత విద్యా, గ్రామాభ్యుదయం అని మాటిమాటికీ వీరంగాలుపలికే ప్రభుత్వాలు కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయకుండా, ఏమీపట్టనట్లుండి పోతున్నాయి కనీసం ఉన్నవాటిని సక్రమంగానయినా వినియోగపడేటట్లు కూడా చూడడంలేదు

☆ మానవుని శరీరం పైనున్న చర్మాన్నంతా లెక్కగడితే 20 చదరపు అడుగులు వుంటుంది.

☆ మనం చూచే తూనీగలు గంటకు 60 మైళ్లు ప్రయాణం చేయగలవు. అలా ఎగిరిపోతూనే ఆడ, మగ తూనీగలు సంభోగిస్తాయి. 18 అడుగుల దూరంలో వున్న దోమల్ని, పురుగుల్ని స్పష్టంగా చూపగలవు.

☆ 1841లో హిమాలయ పర్వత వంక్తులల్లోని అత్యంత ఎత్తైన పర్వత శిఖరాన్ని 'ఎవరెస్టు' అనే ఇంగ్లీషు భూగోళ శాస్త్రవేత్త చాలామంది తెల్లగా వున్న గట్టి ఎళ్లను పీకించుకుని నల్లని ఎళ్ళని కట్టించుకొంటుంటారు.

☆ అమెరికాలో 1885లో తయారైన 'లోన్‌జామ్' అతిపురాతనమైన సిగరెట్టు.

☆ అమెరికాకు చెందిన 'ప్యాసింజర్ పీజయన్' అనే పావురాన్ని వాటి గ్రుడ్ల కొరకు, మాంసం కొరకు వేల సంఖ్యలో వేటాడి చంపడం వలన 1914నాటికే ఈ జాతి పావురాలు పూర్తిగా నశించిపోయాయి.

లుగు చిన్న దీవుల సమూహమైన 'చిన్చా' దీవుల్లో ప్రకృతిసిద్ధంగా ఎరువు ఉత్పత్తి స్థావరాలైన మూడింటిని 'గ్వానో దీవులు' గా పేర్కొంటారు.

గ్వానో దీవుల్లో లక్షల సంఖ్యలో 'కార్మోరెంట్' జలపక్షులున్నాయి. నల్లగా వుండే ఆ పక్షులు తెల్లని పొట్ట, ఎర్రటి పాడవైన ముక్కు, మెడలతో మూడడుగులదాకా పొడవుంటాయి. 1935లో అవి ముప్పయ్ లక్షలపైన ఉండేవని అంచనా వేశారు. అమెరికాలోని ఇతర ప్రాంతాల్లో, యూరోపు, ఆసియా ఖండాల దీవుల్లోనూ కార్మోరెంట్‌లు ఉండేవి. వాటి పక్షి లోతు తక్కువున్న పసిఫిక్ సముద్ర తీర ప్రాంతాల్లో దొరికే 'యాన్‌కోవీ' జాతి చిన్న చేపల్ని 50 తక్కువ కాకుండా తింటుంది. పగలు చేపల వేటలోనే గడిపి రాత్రి అయ్యే వేళకి దీవులకి చేరుకుంటాయి. కార్మోరెంట్ వేసే రెట్ట ఎండకి గట్టిపడి ఎరువుగా తయారవుతుంది. ఆ ఎరువు విలువ గ్రహించిన 'పెరూ' తన ఆర్థికస్థితిని మెరుగువరుచుకోవటమే కాకుండా దేశావసరాలకు మించిన ఎరువును ఎగుమతి చేస్తూ విదేశీమారకద్రవ్యాన్ని కూడా ఆర్జిస్తోంది.

వత్తడు మరి" అంటూ ఓ కార్మికుడు అన్నాడు.

"వత్తే రాని. మనకు ఖాళీ టబ్బులు సప్లైచేత్తే బొగ్గు నింపనన్నామా!" అంటూ ఓ కుర్ర కార్మికుడు ఆవేశంగా అన్నాడు.

" అరె తమ్మి నువ్వు పన్జేయ్యబట్టి అంత గొడితే మూడైతారాలు గాలేదు. గిప్పుడే గలాంటి మాటలు మాట్లాడితే నువ్వుబాయిల పన్జేయ్యవ్ జాగ్రత్త. మనం వాల్ల కంట్లె ఎందుకు పడాలె. లేని పోని తంటాలెందుకు తెచ్చుకోవాలె" అంటూ ఆయన కార్మికుడికి పరిస్థితిని తెలియజెప్పాడో సీనియర్ కార్మికుడు.

ఆ మాటలో అందరూ లైట్లు బంద్ చేశారు. తలకున్న హెల్మెట్లను బోర్లించి దిండులుగా తలక్రింద పెట్టుకుని పెల్లికిలా పడుకుని గని పైకప్పుకేసి చూస్తూ కొందరు కార్మికులు తమ పరిస్థితుల నాలోచిస్తుంటే, మరి కొందరు కార్మికులు కుటుంబ సమస్యలను ముచ్చటించుకోసాగారు.

కటిక చీకటిలో కానరాని ఆకారాలు. ఆ ఆకారాల్లో నుండి సారంగాల్లో నిశ్శబ్దాన్ని చీలుస్తూ దూరంగా వారి 'బాధలు మాటల రూపంలో వ్యాపించ సాగాయి.

"ఏమే రాజన్న పోరి పెండ్లి కుదిరిందా?" అంటూ అడిగాడు బండి మల్లయ్య ప్రక్కల్లో ఒత్తుకుపోతున్న బొగ్గు పెళ్ళను దూరంగా విసిరికొడుతూ.

"ఏం పెండ్లో ఏమోరా తమ్మి, మొన్న మీ వదిన నేను పొయ్యచ్చినాం గాని పిల్లగానోల్లు కట్నం ఎక్కువడుగుతాండ్రు. జీతం సూత్తేనేమో సంసారానికే సరిపోవట్టే. ఇంకా కూడబెట్టేదెట్లా. అంతకట్నమెమో ఇచ్చుకోలేమైతిమి" అంటూ నిట్టూర్చాడు రాజయ్య

"ఏమోలేవే. గంతకు తగ్గ బొంత. ఓ పిల్లగాన్ని చూసి పెండ్లి జేత్తివాంటే నీ బరువు కొంత తగ్గుద్ది"అంటూ బండి మల్ల ఓదార్పు మాటలు చెప్పాడు.

" ఆ ఒక్కతి వెళ్ళిపోతే మల్లా ఐదేండ్లదాకా అంత పెండ్లి బరువు వుండదనుకో. చిన్నపోరి వరకు మర్లేరైనా బాధపడవచ్చు. ఇంక మిగిలినోల్లు ఇద్దరు మొగపోరగాండ్లే నాయె" రెండు మాటల్లో తన బరువు దించేసుకున్నట్లు నిట్టూర్చాడు రాజయ్య.

ఆ ముచ్చట, ఈ ముచ్చట, ఇంటి బాధలు, బాయి బాధలు చెప్పుకునే సరికి రెండు గంటలైంది. వారి మాటలను బంద్ చేసి దూరంనుండి వినబడుతున్న శబ్దం కేసి దృష్టి సారించారు. దూరంగా వినవస్తున్న గల్లర గల్లర టబ్బుల (లాడేసుల) చప్పుడు విని ఖాలీ లాడీసులొస్తున్నట్లున్నై అంటూ ఒకరి వెనుక ఒకరు లేచి విప్పి వేసిన లైట్లను నడుములకు కట్టుకోవడంలో మునిగిపోయారు.

టబ్బులు వచ్చి పని స్థలానికి కొద్ది దూరంలో ఆగాయి. అక్కడ అవసర మున్నన్ని లాడీసులను వదిలి ట్రామర్



సిగ్నల్‌తో మల్ల మిగిలినవి పైకి వెళ్ళి మరో ప్రాంతానికి వెళ్ళిపోయినై.

కార్మికులు దగ్గరగా వచ్చి ఒక్కొక్క ఖాలీ టబ్బులను వనిస్థలం వరకు నెట్టుకుని వెళ్ళి ఒకటి వెనుక ఒకటి ట్రాక్ పై నిలబెట్టి అవి ఎటూ కదలకుండా చక్రాలకు జామ్‌లు పెట్టారు.

రెండవ ట్రిప్పులో త్వరత్వరగా టబ్బులు నింపి ఇంటికి వెళ్ళిపోవాలనే ఆతురతతో శరవేగంగా పనిచేస్తున్నారు.

బండి మల్లయ్య, రాజయ్య ఒక జత, బండి మల్లయ్య బొగ్గును తట్టలో నింపుతుంటూ రాజయ్య ఖాళీటబ్బులో బొగ్గు నింపుతున్నాడు.

చీకటి రాజ్యమేలుతూనే ఉంది.

కాలం గడుస్తూనే ఉంది. బ్రతుకు పోరాటంలో మృత్యువును జయిస్తూ ముందుకేగేందుకు కార్మికులు పరిస్థితుల్ని కూడా లెక్కచేయడం లేదు. వేడితో ఒళ్ళు ఉడికి పోతున్నా- దుమ్ము ధూళి, పొగతో కళ్ళు మంటలెక్కుతున్నా - విషవాయువులు తమను రోజు కొంత తినివేస్తున్నా, ధైర్యంగా పరిశ్రమిస్తూ బొగ్గు ఉత్పత్తిలో సమిదలౌతూనే ఉన్నారు. కాని అప్పుడప్పుడు .... కాదు... కాదు..... తరచూ ప్రమాదాలు మృత్యురూపంలో ముందుకొస్తూనే ఉంటాయి. ఎప్పుడు ఏ కప్పు కూలుతుందో, ఎప్పుడు ఎంతమంది ఈ మహాయజ్ఞంలో బలి అవుతారో ఊహించడం కష్టం- ఆరోజు అదే జరిగింది.

క్రమశిక్షణ గల సైనికుల్లా, యుద్ధంలో ముందుకేగుతూ మృత్యువుతో పోరాడుతున్నట్లు విరామమెరుగక కార్మికులు పనిచేస్తూనే వున్నారు. ఖాళీ టబ్బులను నింపి త్వరగా బయటపడాలనే ఆతురతతో త్వరత్వరగా పని చేస్తున్నారు.

కానీ-

పరిసరాలను బ్రద్దలు చేస్తూ, మిన్ను విరిగి మీద పడ్డట్లు, ప్రక్కగోడ కూలిపోయింది. అది కూలినప్పుడు దాని నుండి చెల్లా చెదురైన ముక్కలు కొందరు కార్మికులను తీవ్రంగా గాయపరచగా మరి కొందరు కార్మికులు కూలిన గోడక్రింద ఇరుక్కుపోయారు.

ఎవరు ఇరుక్కుపోయారో తెలియని పరిస్థితి. క్రింద పడ్డ కార్మికులు అన్నన్నా..... అంటూ ఆర్తనాదం చేయగా మిగతా కార్మికులు భయంతో దూరంగా పరుగెత్తారు. దూరంగా పరుగెత్తిన కార్మికులు మనసు కుదుటపడ్డాక ఆలోచించడం మొదలు పెట్టారు. ఎవరు..... ఎవరూ.... ఇరుక్కుపోయింది? అని ఒకరి ముఖాల్లోకి ఒకరు ఆందోళనగా చూడసాగారు.

ఒక్కొక్క అడుగు ముందుకువేస్తూ మెల్లగా ప్రమాదస్థలానికి చేరుకున్నారు.

ఇరుక్కుపోయిన కార్మికులు ముఖాలపైకి లైటు ఫోకస్ చేశారు.

" అరెరె..... బండి మల్లన్న, రాజయ్య... అంటూ అందరూ చుట్టూచేరి కూలిపోయిన ఆ పెద్ద పెళ్లను ప్రక్కకు నెట్టసాగారు. బండి మల్లన్న, రాజయ్యలు ఇద్దరు స్పృహ లేకుండా పడిపోయారు. బ్రతికారో చచ్చారో నిర్ధారించకోలేని స్థితి-

వెంటనే ఆ ప్రాంతంలో ఉండే ఓవర్‌మన్ అక్కడకు చేరుకున్నాడు.

బొగ్గుపెళ్ళను బలవంతంగా ప్రక్కకు నెట్టి బండి మల్లయ్యను, రాజయ్యను బయటకు లాగారు. బండి మల్లయ్య తలనుండి ధారగా రక్తం కారుతుంది. రాజయ్య మెల్లగా మూలిగాడు. కార్మికులు ఇద్దరిని వెంటనే బయటకు తేవాలనే ప్రయత్నంలో వారికి తగిలిన దెబ్బలను కూడా లెక్కచేయడంలేదు. "అరె ఓ గుడ్డ తేండిర్రా మల్లన్న తలనుండి రక్తం పోతుంది" అంటూ ఓ కార్మికుడు అరిచాడు. క్షణాల్లో తలకు గట్టిగా కట్టుకట్టి ఆ ఇద్దరు కార్మికులను గని పైకి పంపించి కంపెనీ లారీలో హాస్పిటల్‌కు పంపించారు. వారి వెంట కొందరు కార్మికులు కూడా వెళ్ళారు.

బండి మల్లయ్య తీవ్రమైన దెబ్బలు తగిలి విపరీతమైన రక్తంపోయింది. చాలామంది కార్మికులు మల్లయ్యకోసం రక్తం ఇచ్చారు. డాక్టర్లు మల్లయ్యను రక్షించడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు.

రాజయ్యకు అంత తీవ్రమైన దెబ్బలు తగలకపోవడం వల్ల పరిస్థితి విషమించలేదు. కళ్ళల్లో బొగ్గు ముక్కలు పడ్డం వల్ల తీవ్రంగా మండసాగాయి. కాళ్లకు దెబ్బలు తగిలాయి. ప్రథమ చికిత్స తరువాత ఆయన్ను డాక్టర్లు ఇంటికి పంపించారు.

హాస్పిటల్ ముందు ఆ గని కార్మికులు నిలుచుని ఉన్నారు. మల్లన్న పరిస్థితి ఎలా ఉందో ఎప్పటికప్పుడు తెల్సుకుంటున్నారు. మనం సత్తే ఏంది. బతికితే ఏంది అల్లగ్గావాల్సింది బొగ్గు. వారం రోజుల్నుంచి బ్యాడ్ రూఫ్ ఉంది, పని స్థలం బాగాలేదని మొత్తుకున్నా బలవంతంగా పని చేయించబట్టి" అంటూ ఓ కార్మికుడావేశంగా తిట్టసాగాడు.

సాయంత్రం నాలుగు కావస్తుంది. బండి 'మల్లయ్య మూసిన కళ్ళు తెరవలేదు. భార్యా, పిల్లలను వదిలి అలాగే శాశ్వతంగా ఒరిగిపోయాడు.